MINISTRY OF LABOUR

# ఖతార్ ఉద్యోగం మారడానికి ప్రక్రియ ఏమిటి?

## ఖతార్ దేశంలో పనిచేసే కార్మికులు అందరూ కూడా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (NOC) లేకుండా యజమాని(ఉద్యోగం)ని మార్చుకోగలరు.

దిగువ పేర్కొన్న దశలు 2004 నాటి కార్మిక చట్టం నెంబరు 14 ద్వారా కవర్ అయ్యే ప్రైవేట్ రంగంలోని కార్మికులు, ఇంటి పనిచేసేవారు, వ్యవసాయ, పశువులు మేపే కార్మికులు మరియు మత్స్యకారులకు వర్తిస్తాయి. యజమాని(ఉద్యోగం)ని మార్చుకోవడానికి, దిగువ దశల్ని విధిగా పాటించాలి:

**1** కార్మికుడు ఉద్యోగం మారడానికి కార్మిక మంత్రిత్వశాఖ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ( ఎమ్ఓఎల్) ద్వారా దరఖాస్తు దాఖలు చేయాలి

- కార్మికుడు విధిగా "యజమాని(ఉద్యోగం) మారడం" ఫారాన్ని ప్రింట్ చేసుకొని, దానిని నింపి, సంతకం చేయాలి. కొత్త యజమాని కూడా ఫారంపై సంతకం చేసి, కంపెనీ అధికారిక ముద్రను జోడించాల్సి ఉంటుంది. కార్మికుడు ఒక ప్రైవేట్ ఇంటిలో పనిచేయడానికి ఉద్యోగం మారుతున్నట్లయితే, కొత్త యజమాని సంతకం సరిపోతుంది.
- కార్మికుడు అతడి/ఆమె ఖతార్ ఐడి( క్యూఐడి) మరియు మొబైల్ ఫోన్ నెంబర్ ఉపయోగించి ఎమ్ఓఎల్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ లోనికి లాగిన్ చేసి, తరువాత సంతకం చేసిన ఫారం కాపీని అప్‌లోడ్ చేయాలి. మొబైల్ నెంబరును కార్మికుడి క్యూఐడికి లింక్ చేయాలి.

**2** అప్లికేషన్ దాఖలు చేసిన తరువాత, స్క్రీన్ మీద ఈసి (యజమానిని మార్చుకోవడం) నెంబరు కనిపిస్తుంది. అప్లికేషన్ విజయవంతంగా దాఖలు చేసినట్లుగా ఈ నెంబరు ధృవీకరిస్తుంది.

- కార్మికులు ఈసి నెంబరును భద్రంగా ఉంచుకోవాలి.
- వారు ఏ సమయంలోనైనా, తమ క్యూఐడి మరియు ఈసి నెంబర్ ఉపయోగించి మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లోనికి లాగిన్ చేయడం ద్వారా వారి దరఖాస్తు స్థితిని చెక్ చేయవచ్చు.
- అభ్యర్థన ఆమోదించడానికి ముందు, కార్మికులు ఏ సమయంలోనైనా ఎమ్ఓఎల్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా వారి దరఖాస్తును రద్దు చేయవచ్చు.
- ఎమ్ఓఎల్‌కు రాతపూర్వక అభ్యర్థన దాఖలు చేయడం ద్వారా ఆమోదాన్ని అందుకున్న తరువాత, కొత్త ఉద్యోగ ఒప్పందం ఇంకా ప్రమాణీకరించనంత వరకు కార్మికులు తమ దరఖాస్తుని రద్దు చేయవచ్చు. వారు లేబర్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్‌ను ఉద్దేశిస్తూ సంతకం చేసిన అరబిక్‌లో రాసిన లేఖను వారు సబ్మిట్ చేయాలి. ఈ లేఖలో, వారు తమ దరఖాస్తును ఎందుకు రద్దు చేయమని అభ్యర్థిస్తున్నారనే దానిపై సంక్షిప్త వివరణతో పాటు దరఖాస్తును దాఖలు చేసే సమయంలో ఇచ్చిన ఈసి నెంబరు, వారి క్యూఐడి మరియు మొబైల్ ఫోన్ నెంబరు కాపీని చేర్చాలి.

**3** ఉదాహరణకు, కార్మికుడు ఫారాన్ని సరిగ్గా నింపకపోతే లేదా కొత్త కార్మికులను నియమించుకోకుండా కొత్త యజమాని నిరోధిస్తే, ఉద్యోగాన్ని మారడానికి పెట్టుకున్న దరఖాస్తును మంత్రిత్వ శాఖ తిరస్కరించవచ్చు.

**4** దరఖాస్తు ప్రాసెస్ చేసిన తరువాత, ఉద్యోగాన్ని మార్చడం, నోటీస్ పీరియడ్‌ని ధృవీకరిస్తూ కార్మికుడు మంత్రిత్వశాఖ నుంచి ఎస్ఎమ్ఎస్‌ని అందుకుంటారు.

ఈ సమయంలోనే ప్రస్తుత, కొత్త యజమానులకు సమాచారం అందిస్తారు.

- కార్మికుడు ప్రస్తుత యజమాని వద్ద 2 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ సమయం పనిచేసినట్లయితే, నోటీస్ పీరియడ్ 1 నెలగా ఉంటుంది.
- కార్మికుడు ప్రస్తుత యజమాని వద్ద 2 సంవత్సరాలకంటే ఎక్కువ సమయం నుంచి పనిచేసినట్లయితే, నోటీస్ పీరియడ్ 2 నెలలుగా ఉంటుంది.
- నోటీస్ పీరియడ్ ముగింపు గురించి మంత్రిత్వశాఖ ఎస్ఎమ్ఎస్ రూపంలో తెలియజేస్తుంది.
- నోటీస్ వ్యవధిని తగ్గించడానికి కార్మికుడు మరియు ప్రస్తుత యజమాని పరస్పరం అంగీకరించినట్లయితే తప్ప, నోటీస్ పీరియడ్ సమయంలో కార్మికుడు ప్రస్తుత యజమానితో కలిసి పనిచేయడం కొనసాగించాలి.

**5** నోటీస్ పీరియడ్ పూర్తయిన తరువాత, కొత్త యజమాని ఎమ్ఓఎల్ బహుభాషా ఉద్యోగ ఒప్పందం కొరకు డిజిటల్ ప్రమాణీకరణి సిస్టమ్ ద్వారా ఉద్యోగ ఒప్పందాన్ని సిద్ధం చేస్తారు.

ఉద్యోగి నోటీస్ పీరియడ్ ముగిసినప్పటి నుంచి మూడు నెలల్లోపు దీనిని పూర్తి చేయాల్సి ఉంటుంది. మొత్తం సమాచారాన్ని నింపిన తరువాత, కార్మికుడు, కొత్త యజమాని సంతకం చేయడానికి కొత్త యజమాని ఒప్పందాన్ని ప్రింట్ చేస్తారు. కార్మికుడు ఒప్పందంలోని నిబంధనలను అంగీకరిస్తే, అతడు/ఆమె దానిపై సంతకం చేయవచ్చు.

- సంతకం చేసిన ఒప్పందాన్ని కొత్త యజమాని ప్రమాణీకరణ కొరకు మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లోనికి అప్‌లోడ్ చేస్తారు.
- ఖరారైన తరువాత, కొత్త యజమాని విధిగా ప్రమాణీకరించిన ఉద్యోగ ఒప్పంద ప్రతిని కార్మికుడికి అందించాలి.

**6** ఉద్యోగ ఒప్పందం ప్రమాణీకరించిన తరువాత, కొత్త యజమాని కార్మికుడి కొత్త క్యూఐడి కొరకు అంతర్గత మంత్రిత్వశాఖకు ఒక అభ్యర్థన సబ్మిట్ చేయాలి.

**7** కార్మికుడు ఇప్పుడు అతడి/ఆమె కొత్త ఉద్యోగాన్ని ప్రారంభించవచ్చు.

కార్మికుడు కొత్త యజమాని నుంచి కొత్త క్యూఐడి (ఉచితంగా) పొందుతాడు.

### గమనిక

కార్మికులు మరియు యజమానులు ఎప్పుడైనా ఎమ్ఓఎల్ పోర్టల్ ద్వారా ఉద్యోగ ఒప్పందం కాపీని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### ఉపయోగకరమైన లింక్‌లు

ఉద్యోగం మారడానికి మీ దరఖాస్తును దాఖలు చేయడం

మీ యజమానిని మార్చుకునే దరఖాస్తు స్థితిని తనిఖీ చేయడం

కార్మిక సంబంధిత ఫిర్యాదును ఎమ్ఓఎల్‌కు దాఖలు చేయడం

### నేను మరింత సమాచారాన్ని ఎక్కడ పొందవచ్చు?

మరింత సమాచారం కొరకు, దయచేసి 40288101 హాట్‌లైన్, ఇమెయిల్ info@mol.gov.qa, వెబ్‌సైట్ www.mol.gov.qa ద్వారా దయచేసి కార్మిక మంత్రిత్వశాఖను సంప్రదించండి లేదా మా ఆఫీసులను సందర్శించండి.